తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సమీక్షలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, పొన్నాల, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పల్లా, ఎంపీలు నామా, కవిత, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి

ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు కావాలి • మెగా డీఎస్సీని కాంగ్రెస్ దగా డీఎస్సీ చేసింది

- జాబ్ క్యాలెండర్‌పై ఇప్పటికీ తేల్చలే
- టెట్‌కు ఫీజు లేదని చెప్పి 2వేలు వసూలు
- కల్లబొల్లిమాటలతో కాంగ్రెస్ మోసం
- యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ) : 'ఇప్పుడు కావాల్సింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలి.. విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పోరాడేవాళ్లు కావాలి.. యువకుడు, విద్యావంతుడు, ఉత్సాహవంతుడు ప్రశ్నించే తత్వం ఉన్న రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి ఎన్నుకోవాలి' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. వరంగల్-ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికలోనూ బీఆర్‌ఎస్ గెలిచిందని, ఈసారి కూడా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన తీరును ఈ మూడు జిల్లాల్లో ఉన్న 4.70 లక్షల నిరుద్యోగ యువత గుర్తించాలని కోరారు. 21 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని చెప్పిన కాంగ్రెస్ దగా డీఎస్సీ చేసిందని విమర్శించారు. తాము గతంలో ఇచ్చిన డీఎస్సీ పోస్టులకు మరో ఐదు వేల పోస్టులు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్‌పై ఇప్పటికీ తేల్చలేదని, టెట్‌కు ఎలాంటి ఫీజులు తీసుకోబోమని చెప్పి ఇప్పుడు ప్రతి విద్యార్థి నుంచి రూ.2వేలు వసూలు చేసిందని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోనే మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు 73 శాతం అత్యధిక పే స్కేల్ ఇచ్చింది కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, రెండు లక్షల ఉద్యోగ నియామకాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను తామే ఇచ్చినట్లు అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి యువత బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్నారని, ఇప్పటికే ఐదు నెలలు పూర్తయ్యాయని గుర్తుచేశారు. కల్లబొల్లి మాటలతో మోసం చేసిన కాంగ్రెస్ తీరును యువకులు ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రశ్నించాలని, తమ అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారని చెప్పారు.

రాకేశ్‌రెడ్డి విద్యావంతుడు

బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి బిట్స్ పిలానీలో ఇంజినీరింగ్, పీజీ చేశారని, అమెరికాలో ఐటీ రంగంలో ఏడేండ్లు పనిచేశారని, ఆయన విద్యావంతుడు, ఉత్సాహవంతుడని కేటీఆర్ చెప్పారు. రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసేదాకా ప్రశ్నించే తత్వం ఉన్న రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి ఎన్నుకోవాలని కోరారు. గతంలో నల్లగొండలో నయీంను చూశామని, ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓటేసి శాసనమండలికి పంపితే నయీం లాంటి వ్యక్తిని తయారు చేసిన వారమవుతామని చెప్పారు. ఒక బ్లాక్ మెయిలర్, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని వ్యక్తి, ఎప్పుడు ఎవరిని తిడుతాడో తెలియని వ్యక్తిని ఎన్నుకుంటే ఏం చేస్తాడో అందరికీ తెలిసిందేనని ఎద్దేవా చేశారు

జిల్లాల వారీగా సమావేశాలు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై తెలంగాణ భవన్‌లో మొదట మూడు ఉమ్మడి జిల్లాల సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థులు నామా నాగేశ్వర్‌రావు, మాలోత్ కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తాతా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమ్దానీ ఏది మరి ?

- అప్పు కట్టేందుకు అప్పు చేసి కాంట్రాక్టర్ల జేబుల్లోకి మళ్లిస్తున్నరా?
- రైతుల కంటే రాజకీయాలు ఎక్కువా?
- బోనస్ బోగస్.. రుణమాఫీ చేయాలి
- చేతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉద్యోగులతో బీఆర్‌ఎస్‌ది పేగు బంధం
- రాష్ట్ర అప్పులు రూ.3.89 లక్షల కోట్లే
- అబద్ధాలు చెప్పిన సీఎం, డిప్యూటీ సీఎం
- వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ): అప్పులు కట్టేందుకు అప్పులు తెస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, మరి ప్రభుత్వ ఆదాయం ఎక్కడికి పోతున్నది? అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్తున్నదా? అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. నిన్నటిదాకా అప్పులు చేయటమే తప్పు అన్నట్టు మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడెందుకు అప్పు చేస్తున్నదని నిలదీశారు. బుధవారం తెలంగాణభవన్‌లో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్ తదితరులతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అప్పులు రూ.3.89 లక్షల కోట్లు మాత్రమేనని, కానీ రూ.7 లక్షల కోట్లు అని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. శ్వేతపత్రాల పేరుతో అబద్ధాలు చెప్పినందుకు వారిద్దరు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రైతుల కంటే రాజకీయాలే ముఖ్యమా?

రైతులను విస్మరించి రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని రేవంత్‌పై కేటీఆర్ మండిపడ్డారు. ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని అన్నారు. రైతన్నలు తీవ్ర కష్టాల్లో ఉన్నారని తెలిపారు. ధాన్యం కొనలేదని రైతులు బాధపడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, వారి పరిస్థితి దయనీయంగా ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం, అకాల వర్షాలతో వడ్లు వర్షాల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు అయిపోయినందున రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం తరుగు విషయంలోనూ చర్యలు తీసుకోవాలని, ఒక్కో దగ్గర 3-3.50 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. కామారెడ్డి, భువనగిరి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతుల పక్షాన రోడ్డు ఎక్కాల్సివస్తుందని హెచ్చరించారు. రూ.500 బోనస్, రుణమాఫీ జరిగే వరకు రైతుల కోస పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

అసమర్థ సీఎం రేవంత్

రేవంత్ రెడ్డి తన అసమర్థత, తన ప్రభుత్వ చేతకానితనానికి విద్యుత్ ఉద్యోగులను నిందిస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌కు కామన్‌సెన్స్ లేదని ఆరోపించారు. తన చేతకానితనాన్ని విద్యుత్తు ఉద్యోగులపై చూపెడుతున్నారని విమర్శించారు. సీఎం విజ్ఞతతో మాట్లాడాలని, ముఖం బాగాలేకుంటే అద్దం పగులగొట్టినట్టుగా రేవంత్ వ్యవహారం ఉన్నదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎంగా పదేండ్లు ప్రభుత్వాన్ని నడిపినా, ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులపై నిందలు వేయలేదని గుర్తుచేశారు. ఉద్యోగులతో తమది పేగు బంధమని తెలిపారు. 7,700 మెగావాట్ల నుంచి 20 వేల మెగావాట్లకు తీసుకువెళ్లిన విద్యుత్తు సంస్థల ఉద్యోగుల అద్భుతమైన పనితీరును కూడా నిందిస్తున్నారని విమర్శించారు. నారాయణఖేడ్‌లో ఎలక్షన్ డ్యూటీ డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు టీచర్లపై లాఠీచార్జ్ చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగేనా ఉద్యోగులపై ప్రభుత్వం వ్యవహరించే తీరు అని అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం పైన బీజేపీ ఆలోచనలు వేరే తీరుగా ఉన్నాయని, వారి కుట్రలను జూన్ 4 తర్వాత అర్థం చేసుకుంటారని వెల్లడించారు.

ఇదేనా మీ మొహబ్బత్ కీ దుకాన్?

అచ్చంపేటలో బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడికి పాల్పడగా, అక్కడే ఉన్న పోలీసులు దాడులను ఆపకుండా ప్రేక్షకపాత్ర పోషించటంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మీరు తరచూ చెప్పే మొహబ్బత్ కీ దుకాన్ అంటే ఇదేనా?' అని రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ దాడుల సందర్భంగా పోలీసులు మౌన ప్రేక్షకులుగా వ్యవహరించటం సిగ్గుచేటు అని అన్నారు. పోలీసులు మౌనంగా ఉంటే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని, న్యాయం జరిగే వరకు పోరాడతామని తేల్చిచెప్పారు.

సైలెంట్ ఓటింగ్ బీఆర్‌ఎస్‌కు

రాష్ట్రంలో సైలెంట్ ఓటింగ్ బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా జరిగిందని కేటీఆర్ అన్నారు. తమ పార్టీ ఎంపీ అభ్యర్థులతో మాట్లాడానని, తాను ప్రత్యేకంగా సర్వే కూడా చేయించానని తెలిపారు. తెలంగాణలో నల్లగొండ సీటును మాత్రమే కాంగ్రెస్ గెలుస్తుందని వెల్లడించారు. చేవేళ్ల, మల్కాజిగిరి సహా ఇతర స్థానాల్లో ఆ పార్టీకి సరైన అభ్యర్థులు లేరని వివరించారు. కరీంనగర్‌లో బీజేపీని గెలిపించటానికి డమ్మీ అభ్యర్థిని పోటీలో పెట్టారని విమర్శించారు. ఖమ్మంలో కమ్మ సామాజికవర్గం వాళ్లు నామ నాగేశ్వరరావును గెలిపించుకొంటున్నారని, పెద్దపల్లి, ఆదిలాబాద్, నిజామాబాద్‌లో బీజేపీ వర్సెస్ బీఆర్‌ఎస్‌గా పోటీ ఉన్నదని వివరించారు. కేసీఆర్ రంగంలోకి దిగిన తర్వాత బీఆర్‌ఎస్ గ్రాఫ్ పెరిగిందని, కేసీఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీకి భయం పట్టుకున్నదని అన్నారు. నాగర్ కర్నూల్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మిగతా ఇద్దరు అభ్యర్థులు సరితూగలేదని తెలిపారు. సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావును ప్రకటించాక సీన్ మారిందని చెప్పారు. ఏపీ ఎన్నికల్లో వైఎస్ జగన్ గెలుస్తున్నారని తమకు సమాచారం ఉన్నట్టు పేర్కొన్నారు.

- తండాల్లో తాగునీటి తండ్లాట

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం చిన్న కిష్టాపురం, దేశ్యా, మంగళి తండాల్లో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ పగిలినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వ్యవసాయ బావి నుంచి నీళ్లు తెచ్చుకుని కాలం వెళ్లదీస్తున్నామని పేర్కొన్నారు. బుధవారం న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తంచేశారు. -గార్ల

కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలు పెట్టాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ కృష్ణయ్య

హైదరాబాద్, మే15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బీసీ కులగణన చేసి, బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి బుధవారం ఆయన బహిరంగలేఖ రాశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లను 22 నుంచి 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని, కులగణన జరిపి జనాభా ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లను 50 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ గతంలో ప్రకటించారని గుర్తుచేశారు. అయినా లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తవగానే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

రేవంత్‌వి నీతిమాలిన వ్యాఖ్యలు: దాసోజు

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు ఉద్యోగులపై సీఎం రేవంత్‌రెడ్డి నీతిమాలిన వ్యాఖ్యలు చేశారని బీఆర్‌ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ఆరోపించారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవటానికి చిరు ఉద్యోగులపై సీఎం నిర్లజ్జగా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో లేని కరెంటు కోతలు ఇప్పుడే ఎందుకు వస్తున్నాయో స్పష్టత ఇవ్వకుండా, చిరుద్యోగులపై నెపం వేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి తానేది మాట్లాడినా చెల్లుబాటు అవుతుందనుకోవటం దారుణమని ధ్వజమెత్తారు. సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేవంత్.. ఇకనైనా పాలనపై దృష్టిపెట్టండి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి ఇకనైనా బురదజల్లే రాజకీయాలపై కాకుండా పాలనపై దృష్టి కేంద్రీకరించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం కనిపించబోతున్నదని, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ డబుల్ డిపాజిట్ సాధించబోతున్నదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఓ నూతన అధ్యాయం ప్రారంభం కానున్నదని విశ్వాసం వ్యక్తం చేశారు. అందరిని ఆశ్చర్యపరిచేలా ఫలితాలు ఉండబోతున్నాయని చెప్పారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతులకు డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఆగస్టుకు వాయిదా వేసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. హామీల అమలుకు ఆర్థిక వనరుల సమీకరణ ఎలా చేయబోతున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తామని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో చాలాచోట్ల బీజేపీ ఓట్లను కావాలనే తొలగించారని, దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేస్తామని చెప్పారు. ఓటరు కార్డును, ఆధార్‌తో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

డీసీఎంఎస్ మాజీ చైర్మన్
రాయల కన్నుమూత

సంతాపం తెలిపిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్



రాయల వెంకటశేషగిరిరావు (ఫైల్)

సత్తుపల్లి, మే 15: ఖమ్మం డీసీఎంఎస్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాయల వెంకట శేషగిరి రావు (70) కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చేరిన ఆయన బుధవారం మరణించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లికి చెందిన ఆయన 1978లో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1982లో ఎన్టీఆర్ పిలుపు మేరకు అప్పట్లో టీడీపీలో చేరారు. 1987లో తల్లాడ మండల తొలి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత తల్లాడ మండలం గంగదేవిపాడు సహకార సొసైటీ అధ్యక్షుడిగా మూడుసార్లు, 2014 నుంచి 2019 వరకు డీసీసీబీ డైరెక్టర్‌గా, 2019 నుంచి 2023 వరకు డీసీఎంఎస్ చైర్మన్‌గా పనిచేశారు. 2018లో అప్పటి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెంట బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేశారు. రాయల వెంకట శేషగిరిరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు గురువారం తల్లాడ మండలంలోని మిట్టపల్లిలో జరుగుతాయని బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. రాయల మృతి పట్ల బీఆర్‌ఎస్ సహా పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

కేసీఆర్, కేటీఆర్ సంతాపం

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ): రాయల వెంకటశేషగిరిరావు మృతిపట్ల బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. దశాబ్దాలకాలంగా ఆయనతో తనకున్న రాజకీయ అనుబంధంతోపాటు రైతాంగం, ప్రజలు, పార్టీ కోసం శేషగిరిరావు చేసిన కృషిని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెంకటశేషగిరిరావు మృతి పట్ల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సంతాపం తెలిపారు.

18 నుంచి జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్ల బంద్

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 15 (నమస్తే తెలంగాణ): ఈ నెల 18 నుంచి జీహెచ్‌ఎంసీ పరిధిలోని కాంట్రాక్టర్లంతా మూకుమ్మడిగా బంద్ చేపట్టనున్నట్టు జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. బకాయిలు చెల్లించేవరకు చేపడుతున్న పనులతోపాటు కొత్త పనులకూ దూరంగా ఉంటామంటూ జీహెచ్‌ఎంసీకి అల్టిమేటం జారీచేశారు. రూ.1,350 కోట్ల బిల్లులు రావాల్సి ఉన్నదని, వాటిని వెంటనే విడుదల చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో బంద్‌కు పిలుపునిచ్చినట్టు తెలిపారు. వర్షాలకు అత్యవసర బృందాల ఏర్పాట్లు, ఐఆర్టీ బృందాలకు ప్రత్యేక సహాయక చర్యల పనులను తాము చేయబోమని కాంట్రాక్టర్లు తేల్చిచెప్పారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్
కేటరింగ్ టెక్నాలజీ & అప్లయిడ్ న్యూట్రిషన్
(పర్యాటక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ పరిధిలో ఒక స్వయం ప్రతిపత్తిగల సంస్థ)
F-Row, D.D. Colony, Vidyanagar, Hyd-500007 (T.G.) Ph: 040 – 2742 7569, Mob: 8374787988
e-mail: ihmhyd.principal@gmail.com; Website: www.ihmhyd.org

స్టార్ హోటల్స్/హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలకు యూనిఫారాలు మరియు కిచెన్ టూల్ కిట్స్ సరఫరా చేయుటలో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన ఆసక్తిగల సరఫరాదారులు యూనిఫారాలు మరియు కిచెన్ టూల్ కిట్స్ జాబితా కొరకు మమ్ముల్ని సంప్రదించవచ్చును లేదా మా వెబ్‌సైట్ దర్శించండి.
కొటేషన్ దాఖలుకు చివరి తేదీ: 31-05-2024.
ప్రతి ఐటం యొక్క శాంపిల్‌తో
సం/- ప్రిన్సిపాల్/మెంబర్ సెక్రటరీ



HDFC BANK
We understand your world
బంగారు ఆభరణాల వేలం ప్రకటన

[illegible]

క్ర. సం.	లోన్/అకౌంట్ సం.	రుణగ్రహీత పేరు	రుణం తేదీ	బకాయి (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73594892	[illegible]	01-07-22	27000	0081-[illegible]-హైదరాబాదు	24-05-2024 3.30 PM
2	72409567	వసంత్ కుమార్ [illegible]	05-02-20	2049583	0377-[illegible]-హైదరాబాదు	23-05-2024 3.30 PM
3	74171502	[illegible]	06-05-23	32600	0418-[illegible]-హైదరాబాదు	23-05-2024 3.30 PM
4	74559967	[illegible]	25-09-23	35000	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	23-05-2024 3.30 PM
5	74676835	[illegible]	13-11-23	30700	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	23-05-2024 3.30 PM
6	74395656	[illegible]	24-07-23	77000	0642-SR నగర్-హైదరాబాద్	28-05-2024 3.30 PM
7	74296255	[illegible]	17-06-23	104000	0700 [illegible] హైదరాబాద్	24-05-2024 3.30 PM
8	74232727	[illegible]	29 05 23	145000	0743 మంచిర్యాల	23-05-2024 3.30 PM
9	74303571	[illegible]	20 06 23	92000	0743 మంచిర్యాల	23 05 2024 3.30 PM
10	72981708	[illegible]	25 03 21	100000	0813 సంగారెడ్డి	23 05 2024 3.30 PM
11	74021735	[illegible]	27-02-23	44400	0962-మహబూబాబాద్	23 05 2024 3.30 PM
12	73788739	[illegible]	03-11-22	36000	1022-[illegible]-హైదరాబాద్	23-05-2024 3.30 PM
13	74367981	[illegible]	14-07-23	93000	1041-[illegible]-హైదరాబాద్	24-05-2024 3.30 PM
14	74495241	[illegible]	01-09-23	37000	1042-[illegible]-హైదరాబాద్	28-05-2024 3.30 PM
15	73260963	[illegible]	04-10-21	25000	1042-[illegible]-హైదరాబాద్	28-05-2024 3.30 PM
16	74787806	[illegible]	13-06-23	31000	1281-[illegible]-హైదరాబాద్	23-05-2024 3.30 PM
17	74044654	[illegible]	09-03-23	176000	1378-[illegible]-హైదరాబాద్	24-05-2024 3.30 PM
18	74086235	[illegible]	28-03-23	80000	1378-[illegible]-హైదరాబాద్	24-05-2024 3.30 PM
19	73492660	[illegible]	21-04-22	45000	1625-[illegible]-హైదరాబాదు	23-05-2024 3.30 PM
20	74165790	[illegible]	03-05-23	79400	1634-సిద్దిపేట	24-05-2024 3.30 PM
21	74089105	[illegible]	29-03-23	131000	1640-[illegible]-హైదరాబాదు	24-05-2024 3.30 PM
22	73431691	[illegible]	28-02-22	44000	1990-[illegible] - హైదరాబాదు	24-05-2024 3.30 PM
23	74401570	[illegible]	25-07-23	36000	1990-[illegible] - హైదరాబాదు	24-05-2024 3.30 PM
24	74609748	[illegible]	13-10-23	200000	1996-బంజారా హిల్స్ రోడ్ నం 12 - హైదరాబాద్	23-05-2024 3.30 PM
25	74821344	[illegible]	10-01-24	15500	1996-[illegible]-హైదరాబాద్	24-05-2024 3.30 PM
26	74284971	[illegible]	14-06-23	490000	1998-విజయ్ నగర్ కాలనీ - హైదరాబాద్	23-05-2024 3.30 PM
27	74394502	[illegible]	24-07-23	165000	1998 విజయ్ నగర్ కాలనీ హైదరాబాద్	23-05-2024 3.30 PM
28	73215959	[illegible]	06-09-21	685000	2019 కొండాపూర్ హైదరాబాద్	23-05-2024 3.30 PM
29	73215652	[illegible]	06-09-21	678000	2019 కొండాపూర్ హైదరాబాద్	23-05-2024 3.30 PM
30	73689451	[illegible]	22-08-22	92000	2019-కొండాపూర్-హైదరాబాద్	23-05-2024 3.30 PM
31	74056492	[illegible]	15 03 23	89500	2019-కొండాపూర్-హైదరాబాద్	23-05-2024 3.30 PM
32	73462985	[illegible]	25 03 22	80000	2021-[illegible]-హైదరాబాద్	27 05 2024 3.30 PM
33	74201353	[illegible]	17 05 23	65000	2021-[illegible]-హైదరాబాద్	27 05 2024 3.30 PM
34	73991213	[illegible]	13-02-23	68600	2044-[illegible]	24 05 2024 3.30 PM
35	73271637	[illegible]	12-10-21	43000	2096-[illegible]	23-05-2024 3.30 PM
36	73978667	[illegible]	06-02-23	30000	2276-[illegible]	24-05-2024 3.30 PM
37	74029511	[illegible]	01-03-23	76900	2293-ఆదిలాబాద్	24-05-2024 3.30 PM
38	73969661	[illegible]	02-02-23	74000	2293 ఆదిలాబాద్	24-05-2024 3.30 PM
39	74004951	[illegible]	17-02-23	64600	2293 ఆదిలాబాద్	24-05-2024 3.30 PM
40	74520686	[illegible]	11-09-23	157000	2302 [illegible]	23-05-2024 3.30 PM
41	74822808	[illegible]	09-01-24	173000	2308 [illegible] నగర్ హైదరాబాద్	27-05-2024 3.30 PM
42	73607095	[illegible]	11-07-22	64000	2804-[illegible]-హైదరాబాద్	27-05-2024 3.30 PM
43	73941307	[illegible]	19-01-23	14300	2838-ఎమ్మెల్యే కాలనీ బంజారా హిల్స్-హైదరాబాద్	28-05-2024 3.30 PM
44	74030573	[illegible]	02-03-23	84000	2947-[illegible]	23-05-2024 3.30 PM
45	73995409	[illegible]	14 02 23	132000	3052-[illegible]	24 05 2024 3.30 PM
46	74000560	[illegible]	16 02 23	40000	3180-[illegible]	27 05 2024 3.30 PM
47	74477525	[illegible]	23-08-23	412000	3291-[illegible]	24 05 2024 3.30 PM
48	73957282	[illegible]	27-01-23	100100	3611-[illegible]-హైదరాబాద్	27-05-2024 3.30 PM
49	73960334	[illegible]	30-01-23	50100	3611-[illegible]-హైదరాబాద్	27-05-2024 3.30 PM
50	73994654	[illegible]	16-02-23	104800	4206-[illegible]	27-05-2024 3.30 PM
51	73975863	[illegible]	04-02-23	53800	4250-[illegible]	23-05-2024 3.30 PM
52	73737488	[illegible]	30-09-22	68000	4277-[illegible] రోడ్-హైదరాబాదు	24-05-2024 3.30 PM
53	74348320	[illegible]	06-07-23	60000	4277-[illegible] రోడ్-హైదరాబాదు	24-05-2024 3.30 PM
54	73321235	[illegible]	23-11-21	33000	4277-[illegible] రోడ్-హైదరాబాదు	24-05-2024 3.30 PM
55	73841800	[illegible]	01-12-22	52000	4326-[illegible] -హైదరాబాద్	24-05-2024 3.30 PM
56	74234737	[illegible]	29-05-23	225000	4348-[illegible] నగర్ హైదరాబాద్	27-05-2024 3.30 PM
57	74430828	[illegible]	04-08-23	36000	4348-[illegible] నగర్ హైదరాబాద్	27-05-2024 3.30 PM
58	74288055	[illegible]	15-06-23	110000	5633 [illegible] హైదరాబాద్	23-05-2024 3.30 PM
59	73957404	[illegible]	27-01-23	127000	5951 [illegible] హైదరాబాద్	27-05-2024 3.30 PM
60	74401167	[illegible]	25-07-23	80000	8028 [illegible] హైదరాబాద్	24-05-2024 3.30 PM
61	74000719	[illegible]	16-02-23	60000	[illegible]	27-05-2024 3.30 PM
62	74486840	[illegible]	28-08-23	36700	[illegible]-హైదరాబాద్	27-05-2024 3.30 PM
63	74486346	[illegible]	19-08-23	79000	[illegible]-హైదరాబాద్	24-05-2024 3.30 PM

[illegible]

ప్రదేశం: హైదరాబాద్,
తేదీ: 16-05-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్